# ప్రజాజ్యోతి

## ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం 22-11-2025 | పేజీలు: 16




## విద్యార్థుల భద్రత కోసం పోలీసుల విస్తృత అవగాహన

- సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై ఏ.హెచ్.టి.యు ప్రత్యేక కార్యక్రమం
- విద్యార్థులు ఏ సమస్య వచ్చినా భయపడకుండా వెంటనే డయల్ 100 ను సంప్రదించండి
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



7లో



7లో

# జాతీయ రహదారిపై గర్జించిన రైతులు

- అఖిలపక్ష రైతు సంఘం కమిటీ ఆధ్వర్యంలోరైతులమహాధర్నా
- 44 వ జాతీయ రహదారి ది గ్బంధం పెద్ద ఎత్తున తరలి వచ్చిన రై తులు
- సమస్యలు పరిష్కరించాల్సిం దేనని డిమాండ్
- పరిష్కరించే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం

రైతులు చెమటోడ్చి పండించిన పంటలు విక్రయించేందుకు కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించి న నిబంధనలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ రైతులు గర్జిం చారు. అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం అయిన బోరజ్ సమీ పంలో 44వ జాతీయ రహదారిని రైతులు దిగ్బంధం చేశారు.

## బాధితులకు అండగా జిల్లా పోలీసులు ఉండేలా కర్తవ్య బోధన



- సిబ్బందికి క్రమశిక్షణ నీతి నిజా యితీ తప్పనిసరి
- సమాజంలో పోలీసు కీర్తి ప్రతి ష్టలు పెంచేలా విధుల నిర్వహ ణ చేపట్టాలి
- కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం కీలకం
- మండల పరిధిలో అసాంఘి కార్యకలాపాల నిర్వహణ అరి కట్టాలి
- ప్రజారక్షణలో పోలీసు వ్యవస్థ అనునిత్యం పాటుపడాలి
- స్టేషన్ రికార్డులు, పరిసరాలు, పెండింగ్ కేసుల వివరాలపై పూర్తి సమీక్ష
- వార్షిక తనిఖీలలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ కార్యా లయ పరిశీలన
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

11లో




## ప్రజల రక్షణ భద్రతకై కమ్యూ నిటీ కాంటాక్ట్ నిర్వహణ

- జిల్లాలో ఏకకాలంలో మూడు చోట్ల ఉదయం 5 గంటల నుం డి పోలీసుల తనిఖీలు
- గుడిహత్నూర్ మండలం నేర డిగొండ తండా, బజార్ హ త్నూర్ మండల కేంద్రం, ఇంద్ర వెల్లి లోని ఈశ్వర్ నగర్ లలో తనిఖీలు
- మూడు ప్రాంతాలలో 123 బై కులు, 5 కార్లు, 4 ఆటోలు, 2 ట్రాక్టర్లు తాత్కాలికంగా స్వాధీ నం
- గుడిహత్నూర్ లో 8 లీటర్ల గుడుంబా, కేసు నమోదు
- ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై, వాహన నియమాలపై, సైబర్ క్రైమ్, మహిళల భద్రత, షీ టీం, పోలీస్ అక్క, రోడ్ సేఫ్టీ క్లబ్, మాదకద్రవ్యాలకు దూ రంగా ఉండాలని అవగాహన
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

9లో

# రైతుల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం.

✦ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ.

**లక్షెట్టిపేట నవంబర్ 21(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వెంకటేశ్వర కాటన్ మిల్లు లో సి సి ఐ ద్వారా చేపట్టిన పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎకరానికి 14 నుండి 16 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ నిబంధనలలో పేర్కొన్న 7 క్వింటాళ్ల అంశాన్ని సడలించి రైతులు ముందుగా నమోదు చేసుకున్న ప్రకారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సి.ఎం.డి. తో మాట్లాడి ఎల్ 1, ఎల్2, ఎల్3 అంశాలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కేటాయించిన 10 కొనుగోలు కేంద్రాలలో 6 కేంద్రాలు ప్రారంభించబడి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతిరోజు 4 నుండి 5 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అవాస్తవ ప్రచారాన్ని మానుకొని రైతు సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా 7 క్వింటాళ్ల అంశాన్ని పరిశీలించి రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని



తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చెన్నూర్, లక్షెట్టిపేట, బెల్లంపల్లి ప్రాంతాలలో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ ప్రాంతంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు లబ్ది చేకూరేలా పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని, కౌలు రైతులు తమ పట్టాదారుల సమన్వయంతో వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ధృవపత్రాలు జారీ చేసే సమయంలో అధికారులు జాగ్రత్త వహించాలని, వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే టి ఆర్ జారీచేసి పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం ఎంపీ అనుచరుడు దమ్మ సునీల్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. అంతకు ముందు హన్మంతు పల్లి, చందారం కు బస్ సౌకర్యం కల్పించడం లేదని వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకుడు మల్లేష్ కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూల కిషన్ గౌడ్,మల్లేష్, దొంత నర్సయ్య,మినుముల శాంతి కుమార్, నారాయణ, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో ప్రతినిధులతో సమావేశమైన పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ

✦ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

**జైపూర్: నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** జిల్లా ఐటీఐ కేంద్రంలోని ఏటీసీ సెంటర్‌ను సందర్శించేందుకు శుక్రవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎంపీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో ఆహ్వానించారు.ఈ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీహరి ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగుల అంశాలపై ఎంపీ వంశీకృష్ణ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తాను ముఖ్యమంత్రి తో పాటు క్యాబినెట్ సబ్ కమిటీ మంత్రులతో కూడా చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని



వెల్లడించారు.ఎంపీ స్పందనపై టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, మాజీ సంయుక్త కార్యదర్శి వై. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్స్ డే సెంటర్ సన్మాన గ్రహీతలకు కార్యవర్గం అభినందనలు

**మంచిర్యాల ,21,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తెలంగాణా ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం లో ఈ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాల ముగింపు రోజు శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని జిల్లా సీనియర్ సిటిజన్స్ డే సెంటర్ కు చెందిన 75 వయస్సు పై బడిన వయో వృద్ధులు పానుగంటి పోచయ్య, బి బాపన్న, ఎండి ఆదిల్ పాషా, కారుకూరి మల్లయ్య, కే బాబురావు లను కూడా జిల్లా కలెక్టర్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ల చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలకు జిల్లా సీనియర్ సిటిజన్స్ డే సెంటర్ కార్యవర్గం అభినందనలు ,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ డే సెంటర్ ప్రధాన కార్యదర్శి. ఈ .మహేందర్ రాజు, గౌరవ సలహాదారు రాళ్ళబండి రాజన్న, కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, ప్రభాకర్, రవీందర్రావు ఆ రాజిరెడ్డి, దేవిదాస్, రాజిరెడ్డి మధుసూదన్ రెడ్డి, జగ్గారావు ,బాపురావు, భాస్కరరావు, రాజయ్య, మల్లేశం, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, రాజయ్య, లింగమూర్తి ఇతర కార్యవర్గ సభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఘన సన్మానం

**మంచిర్యాల ,21,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** వయోవృద్ధుల మంచిర్యాల జిల్లా స్థాయి వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల జాతీయస్థాయిలో జల వనరుల సంరక్షణలో ఇంకుడు గుంతలు, చెక్ డ్యాములు, ఊట చెరువులు, వర్షపు నీటి పొదుపు తదితర కార్యక్రమాల్లో భారత దేశ స్థాయిలో మంచిర్యాల ను ఆదర్శ స్థానంలో నిలిపి జాతి స్థాయిలో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకొని మంచిర్యాల జిల్లా కు చాతి స్థాయిలో గుర్తింపు తెచ్చిన శుభ సందర్భంగా.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మంచిర్యాల జిల్లా తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. కృష్ణ, బెజ్జంకి జగన్, విశ్రాంత ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ చట్టం అథారిటీ సభ్యులు గుండేటి యోగేశ్వర్, కె సత్యనారాయణ,అడ్డగూరి భూమన్నా, కె.నాగేశ్వర్, పాల్గొన్నారు,రాజమల్లయ్య, కే.మల్లయ్య, పలువురు విశ్రాంత ఉద్యోగులు సంఘం సభ్యులు పాల్గొన్నారు..



# 4 లేబర్ కోడ్‌ల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు

✦ కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాశ్ సుఖ మాండవియా




**మంచిర్యాల ,21,నవంబర్ (ప్రజాజ్యోతి) :** గత పది సంవత్సరాల నుంచి 29 కార్మిక చట్టాలను మారిన కాలమాన పరిస్థితులను బట్టి 4 కార్మిక కోడ్ లను కోడ్లను ఆధునికరించి అమలుపరచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన లేబర్ కోడ్ ల ను శుక్రవారం ( 21,నవంబర్ , 2025) నుంచి అమలు పర్చడానికి కేంద్ర ప్రభుత్వం గెజిట్ ను విడుదల చేసి దాని ద్వారా ఆదేశాలు జారీ చేసింది. స్వాతంత్రం కంటే ముందు, అలాగే తర్వాత ఏర్పడిన 29 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్ లుగా చట్టాలను రూపుదిద్దుకున్నాయి. మారిన కోడ్ ల వివరాల ప్రకారం వేతనం కోడ్ - 2019 , పారిశ్రామిక సంబంధాల కోడ్- 2020, సామాజిక భద్రత కోడ్- 2020, రక్షణ ఆరోగ్యము మరియు పని పరిస్థితులు -2020 ఉన్నా ఈ నూతన కోడ్స్ ఈనెల 21 అమల్లోకి వస్తాయని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాశ్ సుఖ మాండవియా నాలుగు లేబరు కోడ్లపై కార్మిక శాఖ మంత్రి మాన్ సుఖ్ శుక్రవారం ప్రటించారు . ఈ సందర్భంగా డిల్లి లో జరిగిన సమావేశం లో మాండవియా మాట్లాడుతూ, ఈ చట్టాలు కార్మికులకు మోది గ్యారెంటీలుగా అభివర్ణించారు. కార్మికులు అందరికీ కనీస వేతనము సరైన రోజు లభిస్తుందని, కార్మికులందరికీ నియామక పత్రాలు, అదేవిధంగా మహిళా కార్మికులకు పురుషులతో సమానంగా వేతనము, 40 కోట్ల కార్మికులకు సామాజిక భద్రత, ఫిక్స్ టర్మ్ ఉద్యోగులకు ఒక సంవత్సరం తర్వాత గ్రాడ్యుటి, 40 సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి కార్మికుడికి ప్రతి సంవత్సరం మెడికల్ చెకప్, చేసిన రోజుకు కార్మికులకు రెండింతల జీతము, భారీ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు 100 శాతం హెల్త్ సెక్యూరిటి, అంతర్జాతీయ స్థాయిలో కార్మికులందరికీ సామాజిక భద్రత, గ్యారెంటీపై తెలుపబడిన గ్యారంటీలో మోడీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. భారతదేశం 2047 సంవత్సరం వరకు విశ్వ గురువుగా ఎదగటానికి "ఆత్మ నిర్భయ్ " లో భాగంగా " శ్రామిక వీరుల కళ్యాణం కోసం" ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని కేంద్ర మంత్రి వివరించారు. కాగా కార్మికుల ఈ కోడ్ ల మార్పు పై కొన్ని కార్మిక సంఘాలు నిరసన తెలిపిన భారతీయ మజ్దూర్ రెండు మాత్రం సమర్థించింది . ఎట్టకేలకు సుదీర్ఘ నిరసనల మధ్య కేంద్ర ప్రభుత్వం సవరించిన ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడం పై కార్మిక వర్గంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి .

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మండల అధ్యక్షులు



**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 21 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలంలోని సోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గణేశ్‌పూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ గురువారం సందర్శించారు. గ్రామ ంలోని లబ్ధిదారులు నిర్మాణ పనులు చేస్తున్న ప్రదేశాలను వరుసగా పరిశీలించిన ఆయన, ఇళ్ల నిర్మాణంలో నాణ్యతను కాపాడుతూ, పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాయం వల్ల పేద కుటుంబాలు సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం పొందుతు న్నాయని, ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు నారాయణ సూచించారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను సమయానికి అందజేయడం, నిర్మాణంలో ఎదురయ్యే చిన్నపాటి సమస్యలను వెంటనే గ్రామపనిచేయువారికి తెలియజేసి పరిష్కరించుకోవాలని తెలిపారు. గ్రామ ప్రజలతో ముచ్చటించిన ఆయన, ప్రభుత్వం అందించే ఇతర సంక్షేమ పథకాల ప్రయోజ నాలను కూడా వారికి వివరించారు. గ్రామస్థులు తమ సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాంకిడి మాజీ ఉపసర్పంచ్ పేంటు శ్రీనివాస్, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్శనతో గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఉత్సాహం పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.




# జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం వెంటనే అమలు చేయాలి : పి డి ఎస్ యు

**జైపూర్: నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మహాసభలో విద్యార్థి నాయకులు ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. నూతన కమిటీ ఎన్నిక అనంతరం మాట్లాడిన జిల్లా ఇంచార్జ్ డి. బ్రహ్మానందం, జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, ఉపాధ్యక్షుడు పి. సికిందర్ తదితరులు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు.దూర గ్రామాల నుంచి ఉదయం వచ్చి సాయంత్రం వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న వేలాది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం అమలుపై ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేసినప్పటికీ, అవి కాగితాలపైనే మిగిలిపోయాయని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పినా, ప్రస్తుతం విద్యార్థుల సంక్షేమంపై శ్రద్ధ చూపడం లేదని నాయకులు మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయకరణకు పాల్పడుతూ మతోన్మాదాన్ని పెంచే విధానాలు అమలు చేస్తోందని ఆరోపించారు. జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్, అంజి, రాహుల్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి. ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

లి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల ,21,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రాంగణంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ (ఏ.టి.సి.) ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ వై. రమేష్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వివిధ ట్రేడ్ లలో నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చుని, కోర్సు శిక్షణ అనంతరం అప్రెంటిస్ సమయంలో దాదాపు నెలకు 12 వేల రూపాయల వరకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ అందించి వారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి భవిష్యత్తులో ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగా డీసీసీ అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు.

లక్షెట్టిపేట, నవంబర్ 21(ప్రజాజ్యోతి): మున్సిపాలిటీ లోని స్థానిక ఐబీ గెస్ట్ హౌస్ లో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ- ప్రేమ్ సాగర్ రావు పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షురాలుగా సురేఖమ్మ పార్టీపై నిబద్ధతను, ప్రజల పట్ల ఉన్న సేవ తపనను నాయకులు ప్రశంసించారు. ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇంకా బలోపేతం అయిందని, సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆమె మంచిర్యాల జిల్లాకే ఉక్కు మహిళగా, పేదల పెన్నిధి అని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీయే మెంబర్ అంకతి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మాజీ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు పలు వార్డ్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడే సింగరేణిలో "డయల్ యువర్ సీఎండీ" కార్యక్రమం



మంచిర్యాల ,21,నవంబర్ (ప్రజాజ్యోతి ) : సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల మెరుగుదల వంటి అంశాలపై సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ నేడు (శనివారం) సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు "డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం"ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల కార్మికులు పాల్గొనవచ్చని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల పెంపుదలకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా పంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నదలచిన వారు 040-23311338 నెంబర్ కు కాల్ చేయాల్సి ఉంటుంది.

## ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాలలో "మహాత్మా జ్యోతిరావు పూలే" వర్ధంతి సభ



మంచిర్యాల ,21,నవంబర్ (ప్రజాజ్యోతి ) : బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 28 వ తేదిన ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల లోని నిర్వహించే "మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సభ కు సంబంధించిన వాల్ పోస్టర్లను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ , చిన్న శ్రీశైలంయాదవ్ లు శుక్రవారం ఆవిష్కరించారు .ఈ సభకు బీసీ విద్యార్థి ,విద్యారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చేరాల వంశీ తెలిపారు .ఈ కార్యక్రమం లో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ కొమ్మునబోయిన సైదులు, వైస్ చైర్మన్ భారీ అశోక్ మహేష్ యాదవ్,నాయకులు వీరబోయిన లింగయ్య,అధికార ప్రతినిధి నూక మధు, కార్యదర్శి ఆవుల శ్రీధర్, మనోజ్ పాల్గొన్నారు.

## తుడుందేబ్బ పిలుపు



- నేడు వాంకిడి మండల తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి
- ఆదివాసి రైతు యొక్క భూమిని రెవెన్యూ అధికారుల అన్యాక్రాంతం చేయటానికి చూస్తే ఊరుకునేది లేదు
- రేపటి భారీ ముట్టడి
- తుడుందెబ్బ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్

వాంకిడి,నవంబర్ 21( ప్రజా జ్యోతి ): కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం గోయగం గ్రామ శివారులో ఆదివాసీ రైతులు అయిన ఆత్రం చిన్నబాబు సర్వేనెంబర్ 32/బీడీపీపీ, 39/బీడీపీపీ/1, 39/బీడీపీపీ/2 విస్తీర్ణము 9.0000 మరియు గేడం భీంబాయి సర్వే నంబర్ 38/%దీఖ్రూ%, 5 ఎకరాల భూమినీ వాంకిడి మండల రెవెన్యూ అధికారులు ఆదివాసీ రైతులను అమాయకులను చేసి తప్పుడు పత్రాలు సృష్టించి ఇది గవర్నమెంట్ భూమిలో వస్తుంది అని భూమి నుంచి మీ యొక్కషెడ్డు ను సామాగ్రిని ఆ భూమి నుంచి తొలగించాలని కుట్రలు పన్నుతున్నారని దీనికి నిరసనగా రేపు అనగా 22-11-2025 శనివారం రోజున వాంకిడి తహసీల్దార్ కార్యాలయంలో భారీ సంఖ్యలో ముట్టడి చేయునట్లు తెలిపారు... ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక పోలీసు అధికారులను ముందు పెట్టి రెవెన్యూ అధికారులు ఆదివాసీ రైతుల భూములను అన్యాయంగా స్వాధీనం చేసుకుంటున్న తీరు చాలా దారుణమని గోయగం గ్రామంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఆదివాసుల భూమీ గతంలో జాతీయ రహదారి కోసం ఒకటిన్నర ఎకరాలను కేటాయిస్తే మిగిలిన భూమిని రెవెన్యూ అధికారులు తప్పుడు నివేదికలతో తప్పుడు పత్రాలతో ఆదివాసి రైతు యొక్క భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు కాబట్టి దీనిపై రేపు వాంకిడి మండల తాసిల్దార్ కార్యాలయంను ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని ముట్టడి చేసి ఆదివాసి రైతుకు న్యాయం జరిగేదాకా ఉద్యమాన్ని తీవ్రతరంలో కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో భూ బాధితుడు ఆత్రం చిన్నబాబు మరియు వారి కుటుంబ సభ్యులు ఆదివాసి తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందొర్ మారుతీ, వాంకిడి మండల తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శి పంద్రం సురేష్, తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షులు మడవీ బందు ,తుడుందెబ్బ మండల నాయకులు దుర్వ భాను ప్రకాష్, సిడం భీంరావు, ఆత్రం గోవింద్ రావు పాల్గొన్నారు

## గృహ నిర్మాణాలకు పర్మిట్ కర్రను వాడాలి



బి.ప్రవీణ్ నాయక్ ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్



కాసిపేట నవంబర్ 21 (ప్రజా జ్యోతి): గృహ నిర్మాణాలకు ఫర్నిచర్ సంబంధిత వస్తువులకు పర్మిట్ కర్రను వాడాలని ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ తెలియజేశారు ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని ముత్యంపల్లి కాసిపేట గ్రామాలలో శుక్రవారం నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించి వాటికి వాడిన కర్ర యొక్క పర్మిట్ వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా వడ్రంగులకు ఇంటి యజమానులకు పర్మిట్ ఉన్న కర్రనే వాడాలని అక్రమ కలపను వాడరాదని తెలిపారు ఇంటి పరిసరాలలో పెంచుకున్న చెట్లు ఇంటి అవసరాల నిమిత్తం చెట్లను తీసివేయాలి అనుకునేవారు ఏలాంటి అనుమతి లేకుండా నరకరాదని వాల్టా చట్టం ప్రకారం ఆన్లైన్ నందు అప్లై చేసి తదుపరి అనుమతి వచ్చాక చెట్లను తొలగించాలని అక్రమంగా నరికిన చెట్లకు వాల్టా చట్టం ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు అవసర నిమిత్తం చెట్లను తొలగించేవారు అటవి శాఖ అధికారులకు ముందే తెలియజేయాలని కోరారు ఆయన వెంట ఎఫ్ బి ఓ శ్రీధర్ వాచర్ లక్ష్మణులు ఉన్నారు

## కొమరంభీమ్ ఆసిఫాబాద్ కొత్త ఎస్పీగా నిఖితా పంత్ నియామకం



ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 21 ప్రజా జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన పోలీస్ బదిలీలలో భాగంగా మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారుల మార్పులు జరిగాయి. ఈ మార్పుల్లో భాగంగా, కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా ఉన్న కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ బదిలీ అయ్యారు. అందుకే, ఆయన స్థానంలో నిఖితా పంత్ నూతన జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమితురాలయ్యారు. నిఖితా పంత్ తన బాధ్యతలు త్వరలో స్వీకరించనున్నారు. ఈ బదిలీలు రాష్ట్రంలోని పోలీస్ శాఖలో నూతన శక్తిని తీసుకురావడానికి, అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతమైన చర్యలు తీసుకునే విధంగా చేయబడ్డాయని అధికారులు చెప్పారు. నిఖితా పంత్ గతంలో అనేక కీలక పోలీస్ విధుల్లో పని చేసి, ప్రజల భద్రత మరియు న్యాయపరమైన కేసుల నిర్వహణలో విశేష అనుభవం సంపాదించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలి : పిడిఎస్యు

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 21 ప్రజా జ్యోతి:** తిర్యాని మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్యు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల మహాసభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు మాజీ నాయకులు రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగజంపుల తిరుపతి తెలిపారు, “గత టీఆర్ఎస్ ప్రభుత్వం లాగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని. గత నాలుగు సంవత్సరాల్లో 10,000 కోట్లు పైగా ఫీజు రియంబర్స్‌మెంట్‌లు, స్కాలర్‌షిప్‌లు విడుదల కాకుండా విద్యార్థులను మోసం చేస్తున్నారు. తాము ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.” అలాగే, తిర్యని



మండలంలోని విద్యార్థుల సౌకర్యం కోసం మంచిర్యాల నుండి వచ్చే బస్సును కళాశాల వరకు పొడిగించాలి, మరియు విద్యార్థుల కోసం మండల కేంద్రంలో లైబ్రరీ ఏర్పాటు చేసి అన్ని బుక్స్ అందుబాటులో ఉంచాలి అని జిల్లా, రాష్ట్ర ప్రభుత్వాన్ని పిడిఎస్యు కోరింది. కార్యక్రమంలో పిడిఎస్యు మండల నాయకులు జగజంపుల తరుణ్, చునార్కార్ దేవదాస్, చునార్కార్ ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుడు కృష్ణారావు సస్పెన్షన్

**కాసిపేట నవంబర్ (ప్రజా జ్యోతి):** కాసిపేట మండలం పెద్దనపల్లి ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయుడు ఎస్ కృష్ణారావును ఐటీడీఏ అధికారులు సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం తో సస్పెన్షన్ చేస్తునట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విద్యార్థులతో తీసుకోవాల్సిన ఫోటోలను సూచన ప్రకారం అప్‌లోడ్ చేయకపోవడం, ముందు అనుమతి తీసుకోకుండా సెలవులు తీసుకోవడం గతంలో జారీ చేసిన షోకాజ్ నోటీసుకు హెచ్చరిక మెమో ఉన్నప్పటికీ హాజరు విధుల నిర్వహణలో ఎలాంటి మెరుగుదల కనిపించక పోవడంతో అకాడమిక్ రిజిస్టర్లు రికార్డులు నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం పట్ల సస్పెండ్ చేశారు. ఉత్తర్వులు అమలు ఉన్నంత కాలం ఎటువంటి అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు ఉపాధ్యాయులు ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వాయిస్తే సహించేది చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు

# ఘనంగా కొత్తగూడ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ,వార్షికోత్సవ



**ప్రపంచమత్స్యకారుల,దినోత్సవ.వేడుకలు....**

**పతాకం ఆవిష్కరణ చేసిన ముదిరాజులు. గ్రామస్తులు.....**

**చింతలమానేపల్లి:నవంబర్ 21,(ప్రజాజ్యోతి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కొత్తగూడ గ్రామం లో ముది రాజులు 2025నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ, వార్షికోత్సవ వేడుకలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ వీదుల గుండా ముదిరాజులు అధ్యక్షులు చిలక మల్లేష్, మాజీ సర్పంచ్ పూలబోయిన వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు పలుముదిరాజ్లు ఐక్యత వర్ధిల్లాలిబీసీ డి నుండి బీసీ ఏ కూ మార్చాలని ప్రధాన డిమాండ్ అని, అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి పతాకం ఆవిష్కరణ చేశారు. అనంతరం అధ్యక్షులు చిలక మల్లేష్, మాజీ సర్పంచ్ వేంకటేష్ మాట్లాడుతూ ఈ వేడుకలు కేవలం వార్షికోత్సవాలకే పరిమితం కాదని, ముదిరాజ్ సమాజం స్వాభిమానాన్ని, సంస్కృతి వైభవాన్ని, ఆత్మగౌరవాన్ని ప్రతి తరానికి చేరవేసే వేదికగా నిలువాలని,. మత్స్య వృత్తి వారసత్వంగా కొనసాగుతున్న ఈ సమాజం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఉత్సాహాన్ని, ఏఖ్యతను,అభివృద్ధి పట్ల నూతన దిశలను ఈ వేడుకలు ముదిరాజ్ సమాజ గౌరవం, సంప్రదాయాలు, ఐక్యతకమార్గదర్శమని సూచిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లోజిల్లా అధ్యక్షులు మురలీదర్, ఎటకారి భీమెష్, మాజీ ఎంపిటీసీ, పెటా, శ్రీనివాస్,, ఉపసర్పంచ్, ముదిరాజ్ కుల పెద్దలు, గ్రామస్తులు, యువకులుచిలుక శంకర్, చిలుక కిశోర్, పూలవీన కార్తీక్, చిలుక, సంతోష్, బి, సతీష్, మహిళలు, చిన్న పెద్ద తేడాలేకుండా అందరు పాల్గొన్నారు..




# సెల్ ఫోన్ అప్పగింత

**వాంకిడి, నవంబర్ 21(ప్రజా జ్యోతి ):** ఆసిఫాబాద్ కు చెందిన లక్కరావ్ రెడ్మీ మొబైల్ వాంకిడి మార్కెట్ ఏరియాలో పోవడం వల్ల వాంకిడి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా పోలీసు వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడి కి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ ఐ మహేందర్ మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన ప్రతి ఒక్కరూ కూడా త్వరగా స్పందించి సి ఇ ఐ ఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది తెలియజేశారు. మరియు ఈ మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్ అభినందించినారు.

# నేడు జిల్లాలో ఐక్యత మార్చ్ పాదయాత్ర

**✦ఇంచార్జ్ జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్**




**మంచిర్యాల,21,నవంబర్ ( ప్రజా జ్యోతి):** సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యత మార్చ్ కార్యక్రమంలో భాగంగా నేడు ( 22 న) ఉదయం 9:30 గంటలకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు ఏక్ భారత్ -ఆత్మ నిర్భర్ భారత్ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జి జిల్లా యువజన అధికారి, మేరా యువ భారత్ ఉమ్మడి జిల్లా అధికారి శైలి బెల్లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, అనధికారులు, యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సేవలతోనే ఉద్యోగికి సంతృప్తి.

**లక్షెట్టిపేట, నవంబర్ 21(ప్రజాజ్యోతి):** ఉద్యోగులు వినియోగదారులకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తేనే ప్రజల్లో మంచి గుర్తింపు, సంతృప్తి ఉంటుందని విద్యుత్ జిల్లా సూపరిటెండెంట్ ఇంజనీర్ జాడే ఉత్తమ్ పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సర్కిల్ పరిధిలో ఇటీవల ఉత్తమ ఏడీఈ గా ప్రభాకర్ రావు, ఉత్తమ ఏఈ గా గణేష్ ను రాష్ట్ర సీఎండి వరుణ్ రెడ్డి ఎంపిక చేశారు. దీంతో వీరిద్దరిని శుక్రవారం స్థానిక ఈ ఆర్వో కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమమైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మంచిర్యాల డి ఈ కైసర్, ఎస్ ఏ ఓ రాజేశం,ఏఏఓ సుధాకర్, జన్నారం ఏ ఈ లచన్న, దండేపల్లి ఏ ఈ బాపు, డివిజన్ పరిధిలోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్ట్ మహోత్సవం



**రామకృష్ణాపూర్, నవంబర్ 21( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో శుక్రవారం ఫుడ్ ఫెస్ట్ 2025 మహోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కుటుంబ సభ్యుల సహకారంతో వివిధ రకాల వంటకాల్ని తయారు చేసి పాఠశాలకు తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ప్రదర్శించారు. హైదరాబాద్ బిర్యాని, చికెన్ కబాబ్స్, హలీమ్, కేక్స్, దోసెలు, స్వీట్ ఐటమ్స్ తదితర రుచికరమైన వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ రంగురంగులుగా మారింది. చెఫ్‌ల వేషధారణలో విద్యార్థులు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆరోగ్యకరమైన పదార్థాల వినియోగంపై చూపిన అవగాహనకు ఉపాధ్యాయులు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పొన్నాల సుమన్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నాలలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం డైరెక్టర్ పొన్నాల వినయ్ విద్యార్థులను అభినందిస్తూ, చిన్నారుల ప్రతిభ చూసి చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు వారి జీవిత నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పొన్నాల సుమన్, డైరెక్టర్ పొన్నాల వినయ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యులు కావాలి





ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21, (ప్రజా జ్యోతి):** గ్రామాల్లో నిర్వహించే అభివృ ద్ధి కార్యక్రమాల్లో ప్రజలు సైతం భాగస్వాములు కావాలని, అ ప్పుడే పనులు చురుగ్గా, నా ణ్యతగా పూర్తి చేసుకోవచ్చని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవ ల ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా నియోజకవర్గానికి మం జూరు చేసిన కమ్యూనిటీ షెడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే సాత్నాల మండ లంలోనీ సైదుపూర్ గ్రామంలో రూ. 5 లక్షల రూపాయలతో చేపట్టే కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి గ్రామస్తులతో కలిసి ఎ మ్మెల్యే శుక్రవారం భూమి పూ జ చేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే పాయల్ శంకర్ మాట్లా డుతూ రూ 6 కోట్లతో 130 క మ్యూనిటీ షెడ్ల నిర్మాణానికి ఇ టీవల నిధులు మంజూరయ్యా యని తెలిపారు. వీటితో పాటు రూ. 25 లక్షల చొప్పున నాలు గు సార్ మేడి భవనాల నిర్మా ణానికి సైతం కోటి రూపాయ లు మంజూరయ్యాయని తెలి పారు. భూమి పూజ చేసిన పనులను అధికారులు త్వరిత గతిన పూర్తిచేసి ప్రజల సౌక ర్యార్థం అందజేయాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర విత్తనాబివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి




**కడెం,నవంబర్ 21(ప్రజా జ్యోతి):** నాణ్యమైన విత్తనాల ద్వారానే అధిక దిగుబడి సాధ్యం అ వుతుందని, రైతు శ్రేయస్సే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి అన్నారు. కడెం మండలంలోని పెద్ద బెల్లాల్ గ్రామంలోని రైతు వేదికలో శు క్రవారం రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై విత్తన సరఫరా, విత్తన నాణ్యత, రాబోయే సీజన్ సాగు పద్ధతులు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నాణ్యమైన వి త్తనాలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సా ధించడంతో పాటు, రైతుల ఆదాయం పెరుగుతుందని, అం దుకోసం విత్తనాభివృద్ధి సంస్థ పూర్తి స్థాయిలో కట్టుబడి పని చేస్తుందని అన్వేష్ రెడ్డి రైతుల కు తెలియజేశారు. రైతులు నా ణ్యమైన, ధృవీకరించబడిన విత్తనాలను ఉపయోగించి, అధిక ఉత్పాదకతను సాధించాలని ఆయన ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో మార్కె ట్ కమిటీ చైర్మన్ భూషణ్, పొ ద్దుటూరి సతీష్ రెడ్డి,తుమ్మల మల్లేష్,గొల్ల వెంకటేష్,ఏడి సు జాత, రమేష్ రావు, బొడ్డు గం గన్న, భూమ రాజం, కాల్వ తిరుపతి, సౌదాని రాజన్న, వ్యవసాయ అధికారులు, రై తులు తదితరులు పాల్గొన్నా రు.

# బావిలో పడి వృద్ధురాలు మృతి.



**లక్షెట్టిపేట నవంబర్ 21(ప్రజాజ్యోతి) :** మండలంలోని జెండా వెంకటపూర్ గ్రామానికి చెందిన బండారి రామలక్ష్మి అనే 95 సంవత్సరాల వృద్ధురాలు బావిలో పడి ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. ఎస్ ఐ గోపతి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు వయసు పైబడటం తో ఇబ్బంది పడుతూ గత కొద్దిరోజులుగా తరచు కుటుంబీకులకు చెబుతూ ఇంకా తనకు చావు రావడం లేదు అని బాధపడేది. ఇంట్లో వాళ్ళు ఓదార్చిన తన ప్రవర్తన అలాగే ఉండేది. వృద్ధాప్యం పై పడటంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కొడుకు తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుంది.

# ఛలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి

**శ్రావణి కుటుంబానికి న్యాయం చేసేంత వరకూ ఐద్వా పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయి. - నంది పద్మ బిఐద్వా (ఎఐ డి డబ్బులు ఏ ) జిల్లా సహాయక కార్యదర్శి**



**వాంకిడి, నవంబర్21( ప్రజా జ్యోతి ):** గత నెల అక్టోబర్18,వ తేదీన జరిగిన కుల దురహంకార హత్య కు గురైన తలండి శ్రావణి కుటుంబానికి న్యాయం జరగాలని. ఐద్వా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రావులవాడలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నంది పద్మ ఐద్వా జిల్లా సహాయక కార్యదర్శి మాట్లాడుతూ కులదురహంకార హత్యకుగురైన శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని దోషులను త్వరగా శిక్షించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూడాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు 25 లక్షల ఎక్స్ గ్రెషియా ,ఐదెకరాల సాగు భూమి ఇవ్వాలని ఇలాంటి హత్యలు జరగకుండా ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు , రేపు అనగా ఈనెల 22న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం , ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకునుటకు జిల్లాలో ఉన్న అన్ని సంఘాలు ప్రజలు,సానుభూతిపరులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకులు.. కళావతి, అక్కుబాయి, భాగ్య,తదిరతులు పాల్గొన్నారు.

# అమ్మ జ్ఞాపకార్థంగా నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధు లకు చలి దుప్పట్లు పంపిణీ చేసిన అల్లూరి రాజు

**సిర్పూర్ (టి) నవంబర్ 21 ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమరం భీం జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని అగర్ గూడ గ్రామానికి చెందిన అల్లూరి రాజు తన అమ్మ అల్లూరి అంకుబాయి జ్ఞాపకార్థంగా నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు చలి దుప్పట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అమ్మ జ్ఞాపకార్థంగా నిరుపేదలు చలినుంచి వెచ్చదనాన్ని అందించడంతో పాటు అమ్మ పట్ల ప్రేమను, గౌరవాన్ని చాటడానికి ఈ సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు, నిరుపేదలు పాల్గొన్నారు.





# కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ముధోల్ ఎమ్మెల్యే

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 21 ,( ప్రజాజ్యోతి ):** జలసంచాయ్- జనభాగీదారీ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఇటీవలి న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా స్వీకరించినందున, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. డిఆర్డిఓ విజయలక్ష్మిని ఎమ్మెల్యే సన్మానించి, అభినందించారు. అంతకుముందు పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంలో అధికారుల కృషి విలువైనదని అన్నారు. మున్ముందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లా జాతిని మరింత నిలిపేలా తోడ్పాటును అందించాలని తెలిపారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

**సమస్య పరిష్కారానికి త్వరలోనే డీఈఓతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి**

**బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్**

**నిర్మల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ?ప్రజలు, ప్రభుత్వానికి మధ్య ముఖ్యమైన వారధులుగా వ్యవహరిస్తూ, సమాజంలో ప్రజల సంక్షేమాన్ని కోరే మంచి మనసున్న వ్యక్తులు జర్నలిస్టులని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడిన ఆయన, సమాజానికి



నిస్వార్థంగా సేవలందిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా, జిల్లాలో ఉన్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో ఉచిత విద్యను అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా విద్యాశాఖాధికారి తో చరవాణి ద్వారా ప్రత్యేకంగా మాట్లాడారు. గతంలో పనిచేసిన డీఈఓ కూడా ఈ విషయమై సానుకూలంగా స్పందించి, ఒక ప్రొడింగ్ కాపీ కూడా ఇచ్చారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత అధికారి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టు సోదరులందరితో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి చిరకాల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలని విద్యాశాఖాధికారిని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి సంబంధించి, త్వరలోనే విద్య శాఖాధికారి జర్నలిస్టులతో ప్రత్యేకంగా సమావేశం అవుతారని తాను ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు ఎంబడి. చంద్రశేఖర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# విద్యార్థుల భద్రత కోసం పోలీసుల విస్తృత అవగాహన

నిర్మల్ జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చించోలి(బి) గ్రామంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు,జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశానుసారం ఈరోజు షి టీమ్, భరోసా అధికారులు,సిబ్బంది కలిసి ఏఎచ్ టీయు ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్, ఫాక్సో చట్టం, షీ టీమ్ పని తీరు భరోసా సెంటర్ సేవలు,ఆన్లైన్ మోసాల గురించి , మొబైల్లో తెలియని లింకులు, ఫ్రాడ్ అకౌంట్లు, డిజిటల్ హరాస్మెంట్ మరియు ఆన్‌లైన్ వేధింపులపై జాగ్రత్తలు, వాటి నిరోధక చర్యలు, ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా ఈవ్ టీజింగ్ వేధింపులు నివారణ.పబ్లిక్ ప్రదేశాల్లో జరిగే వేధింపులను ఎలా గుర్తించాలి, వెంటనే



ఎలా స్పందించాలి, డయల్ 100, షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలి అనే వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్ఐ సుమాంజలి, షీ టీమ్ సిబ్బంది, భరోసా సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై గర్జించిన రైతులు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21,( ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని పలు మండలాల నుంచి రై తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జాతీయ రహదారి పై బైఠా యించి మహాధర్నా నిర్వహించారు. దాదాపు గంట పాటు గా జాతీయ రహదారిని పూర్తి గా దిగ్బంధం చేశారు. దీంతో ఇరువైపులా వందలాది వాహ నాలు నిలిచి పోయాయి. ఈ సందర్భంగా ఎలాంటి అవాం చ నీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు భారీ బందో బస్తును ఏర్పాటు చేశారు. రైతులకు ఇబ్బంది లేదని మా యమాటలు చెప్పిన స్థానిక ఎమ్మెల్యే రైతుల నుండి వస్తు న్న వ్యతిరేకతతో,సీఎం రేవంత్ తో కలిసి ఢిల్లీకి వెళ్లి మంత్రుల ను దొంగ చాటుగా కలుస్తూ రై తులతో రాజకీయం చేయడం మానేసి రైతు సమస్యల పరి ష్కారానికి ఎమ్మెల్యే ముందుకు రావాలని మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్ చేశారు. జా తీయ రహదారి దిగ్బంధంలో రైతులు చైతన్యంగా రావడం తోనే జాతీయ రహదారిని ది గ్బంధం చేయగలిగాం అని అన్నారు. పంట కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించాలని డి మాండ్ చేస్తూ మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో అ ఖిలపక్ష సమన్వయ కమిటీ ఆ దిలాబాద్ బోరజ్ వద్ద జాతీయ రహదారిని రైతులు






దిగ్బంధిం చారు. బీఆర్ఎస్ పార్టీ తో స హా అఖిలపక్ష రాజకీయ పార్టీ లు, రైతు సంఘాల ఆధ్వర్యం లో చేపట్టిన ఈ మహాధర్నా లో మాజీ మంత్రి జోగు రామన్న, అఖిలపక్ష, రైతు సంఘాల నా యకులు, రైతులు పెద్ద సంఖ్య లో పాల్గొని, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు వ్యతిరేకంగా నినాదా లు చేశారు. జాతీయ రహదారి పై బైఠాయించి రాస్తారోకో చేప ట్టడంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రైతులతో కలిసి నేతలురోడ్డుపై రొట్టెలు తిని వినూత్నంగా నిర సన వ్యక్తం చేశారు. పోలీసుల ను పూర్తిస్థాయిలో మోహరించి నా ధర్నా కార్యక్రమానికి రైతు లు స్వచ్ఛందంగా వచ్చి విజ యవంతం చేశారు. వివిధ గ్రా మాల నుంచి రైతులు ఎడ్ల బం డ్లపై తరలివచ్చి నిరసనలో భా గస్వాములయ్యారు. ఈ సంద ర్భంగా మాజీమంత్రి జోగు రా మన్న మాట్లాడుతూ సీసీఐ ని బం ధనలు తొలగించాలని,7 క్వింటాళ్ల పత్తి కొనుగోలు మా త్రమే పరిమితిని తీసివేయా లని డిమాండ్ చేశారు. కపాస్ కిసాన్ యాప్ తో పాటు బ యోమెట్రిక్ విధానాన్నివెంటనే రద్దు చేయాలన్నారు. సీసీఐ ని బంధనల కారణంగా రైతులు పడరాని పాట్లు పడుతున్నప్ప టికీ స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ప ట్టనట్టు వ్యవహరిస్తున్నారని అ న్నారు. నెల రోజుల పాటురైతు లకు ఇబ్బంది లేదని మాయ మాటలు చెప్పిన స్థానిక ఎమ్మె ల్యే రైతుల నుండి వస్తున్న వ్య తిరేకతతో,సీఎం రేవంత్ తో కలిసి ఢిల్లీకి వెళ్లి మంత్రులను కలు స్తున్నారని, రైతులతో రా జకీయం చేస్తున్నారన్నారు. ఇ ప్పటికైనా రైతుల ఇబ్బందుల ను పరిష్కరించే దిశగా ప్రభు త్వాలు చర్యలు తీసుకోవాల ని, లేనిపక్షంలోఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేంద ర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమో క్రసీ రాష్ట్ర నాయకులు టీ. శ్రీని వాస్, సిపిఐ ఎంఎల్ మాస్ లై న్ రాష్ట్ర నాయకులు నంది రా మయ్య, అఖిలపక్ష రైతు నా యకులు బండి దత్తాత్రి, విజ్జ గిరి నారాయణ, కొండ రమేష్, గోవర్ధన్ యాదవ్, లోకారి పోశె ట్టి,చిలుక దేవిదాస్, కేమ లక్ష్మ ణ్, జగన్, వెంకట నారాయణ, అలాల్ అజేయ్, యూనిస్ అ క్బానీ, సాజిద్ ఉద్దీన్, లింగా రె డ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు 4 మండలాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన



ఖానాపూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి ): ఖానాపూర్ పాత తాలూకాలో శనివారం నాలుగు మండలాలలో ఇందిరమ్మ చీరల పంపకం ఎమ్మెల్యే బొజ్జుపటేల్ నిర్వహిస్తున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు ఉదయం 10 గంటలకు ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో (మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి)ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేస్తారని అన్నారు అలాగే ఉదయం 11 గంటలకు పెంబి మండల కేంద్రంలోని హరిహర టెంపుల్ ప్రాంగణంలోఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేస్తారని అలాగే. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేస్తారని మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాలకు దస్తురాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేస్తారనిముందస్తు సమాచారంగా అధికారులకు, కాంగ్రెస్ కార్యకర్తల తెలియపరచడం జరుగుతుందని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు సునీల్ తెలిపారు

# ప్రజల రక్షణ భద్రతకై కమ్యూ నిటీ కాంటాక్ట్ నిర్వహణ

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21, (ప్రజా జ్యోతి): నేరాలు అదుపునకు ప్రజల భ ద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ లను నిర్వహించడం జరుగు తుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్ తెలిపారు. శుక్రవారం జి ల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏకకాలంలో మూడు చోట్ల కమ్యూనిటీ కాంట్రాక్టు కా ర్యక్రమాల నిర్వహించడం జరి గిందని తెలిపారు.అందులో భాగంగా ఇంద్రవెల్లి మండలం ఈశ్వర్ నగర్ లో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐ పీఎస్ పాల్గొని ప్రజలకు మాద కద్రవ్యాలకు వ్యతిరేకంగా, అ సాంఘిక కార్యకలాపాలు నిర్వ హించకూడదని, గంజాయి, గు డుంబా లాంటి వాటికి దూరం గా ఉండాలని, సైబర్ నేరాల పట్ల, రోడ్డు ప్రమాదాలు సంభ వించే అవకాశాలపట్ల, డయల్ హండ్రెడ్, షీ టీం లపై పూర్తి అ వగాహన కల్పించారు. ఇంద్రవె ల్లి లో సరైన ధ్రువపత్రాలు లేని టువంటి 52 ద్విచక్ర వాహనా లు, నాలుగు కార్లు రెండు ఆటో లను తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలి పారు. గుడిహత్నూర్ మండ లం నేరడిగొండ తండా లో స్పె షల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీ లు జరగగా ప్రజలకు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా, గం జాయి, గుడుంబా రవాణా, పండించడం వ్యాపారం చేయ డం ప్రజలకు హానికరమని తె లిపారు. రోడ్డు భద్రతా నియ మాలు పాటించి ప్రాణనష్టాన్ని తగ్గించాలని తెలిపారు. ప్రస్తు త సమాజంలో



సైబర్ క్రైమ్ పట్ల జరుగు నేరాలపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేనటు వం టి 27 ద్విచక్ర వాహనాలు, ఒక కారు, రెండు ఆటోలను రెండు ట్రాక్టర్లను తాత్కాలికంగా స్వా ధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎనిమిది లీటర్ల గు డుంబా లభ్యం కావడంతో కార కులపై కేసు నమోదు చేస్తున్న ట్లు తెలిపారు. బజార్ హత్నూ ర్ మండల కేంద్రంలో ఏఆర్ డీ ఎస్పీ కమతం ఇంద్రవర్ధన్ ఆ ధ్వర్యంలో జరిగిన తనిఖీలలో ప్రజలకు పోలీసు అక్క, రోడ్ సేఫ్టీ క్లబ్ లపై అవగాహన క ల్పించి చైతన్య పరచడం జరి గింది. ఈ తనిఖీలలో సరైన ధ్రు వపత్రాలు లేనటువంటి 44 ద్వి చక్ర వాహనాలను తాత్కాలి కంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సిఐలు డి.గురు స్వామి, బండారి రాజు, ఎం ప్ర సాద్, ఎస్సైలు సాయన్న, శ్రీ కాంత్, ఇమ్రాన్, పూజ, అఖి ల్, లు పాల్గొన్నారు.

# దేశంలోనే నంబర్ వన్ అస్పిరే షన ల్ బ్లాక్ గా నార్నూర్ నిలవాలి

కేంద్ర పర్యవేక్షణ అధికారి ప్రీతి మీనన్



ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 21,( ప్రజా జ్యోతి): దేశం లోనే నంబర్వన్ ఆస్పిరే షనల్ బ్లాక్గా నార్నూర్ నిలవా లని కేంద్ర పర్యవేక్షణ అధికారి ప్రీతి మీనన్ అన్నారు. శుక్రవా రం సాయంత్రం కలెక్టరేట్ స మావేశ మందిరంలో నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ పురోగతిపై ఆమె జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా కేంద్ర పర్య వేక్షణ అధికారి మాట్లాడుతూ, నార్నూర్ బ్లాక్ దేశవ్యాప్తంగా టాప్-5 ఆస్పిరేషనల్ బ్లాక్లలో నిలవడం గర్వకారణమని అ న్నారు. సమన్వయం, ప్రణాళిక తో పని చేస్తే దేశంలోనే మొద టి స్థానాన్ని సాధించగల సామ ర్థ్యం నార్నూర్కు ఉందని అభి ప్రాయపడ్డారు. ఇందుకు కేంద్రం తరపున అవసరమైన సాంకే తిక, పరిపాలన సహకారం అం దించబడుతుందని తెలిపారు. అలాగే రాష్ట్రపతి, ప్రధాన మం త్రి చేతుల మీదుగా జాతీయ పురస్కారాలు అందుకున్న కలె క్టర్ రాజర్షి షాను ఆమె అభినం దించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, నార్నూర్ మండలంలో లబ్ధిదారుల ఆధా రంగా మహువ లడ్డు యూని ట్, వెదురు ఉత్పత్తుల యూని ట్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామని చెప్పారు. ఎన్జీవో సహకారంతో డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేసిన ట్లు, అలాగే ట్రైబల్ మ్యూజి యం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించా రు. నార్నూర్లో ఏ%×%-ఆధారిత బోధన, ఇంగ్లీష్ మీడియం ప్ర త్యేక తరగతులను ప్రవేశపెట్టి నట్టు తెలిపారు. ఈ సందర్భం గా విద్య, వైద్యం, హౌసింగ్, వ్యవసాయం, గ్రామీణాభి వృ ద్ధి, పంచాయతీ రాజ్, తాగునీ టి సరఫరా తదితర రంగాల పురోగతిపై పవర్పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్ వి వరించారు.సమీక్షకు ముందు కేంద్ర పర్యవేక్షణ అధికారి, కలె క్టర్ మహువ లడ్డు, వెదురు ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, అదనపు కలెక్టర్ (స్థా నిక సంస్థలు) రాజేశ్వర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, జిల్లా వైద్యా రోగ్య అధికారి డా. నరేందర్, నీ తి ఆయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్తో పాటు విద్య, వై ద్యం, హౌసింగ్, పంచాయతీ రాజ్, నీటి సరఫరా శాఖల అ ధికారులు పాల్గొన్నారు.



# నీరు వృధా కాకుండా సాగుకు వాడుకోవాలి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21, (ప్రజా జ్యోతి): సాత్నాల ప్రాజెక్టు నుండి కెనా ల్ల ద్వారా విడుదలయ్యే నీటిని వృధా పోనివ్వకుండా సాగుకు వాడుకోవాలని ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ రైతుల కు సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలోని సాత్నాల మండ లంలోని సాత్నాల ప్రాజెక్టుకు గతంలో లెఫ్ట్, రైట్ కెనాల్ లకు లీకేజీ కారణంగా సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడు తున్న తరుణం లో, ఇటీవల కె నాల్ లకు మరమ్మతులు చేప ట్టగా, శు క్రవారం సాగునీరు ను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గతంలో లీకేజీ కారణం గా సాగు నీరుని సరిగ్గా రైతులు ఉపయోగించుకోలేకపోయారని, ఇప్పుడు పూర్తిస్థాయిలోసా గునీటి కోసం మరమ్మత్తు చేప ట్టి నీటి విడుదల చేయడం జరి గిందన్నారు. ప్రాజెక్టుకు దిగువ లో ఉన్న రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చే సుకోవాలని సూచించారు. ప్రా జెక్టు బండ్, గేటు, ఎలక్ట్రికల్, డ్రిప్ కోసం 16 కోట్లతో ప్రతిపా దనలు పంపడం జరిగిందన్నా రు.ఈ కార్యక్రమంలో అధికారు లు, రైతులు, భారతీయ జన తా పార్టీ నాయకులు, సుభాష్, రమేష్, సురేష్, మహేష్, గంగ న్న, ము కుంద్, సురేష్, ముర ళీ ధర్, అడేల్లు, రోహిదాస్, ది నేష్, జ్ఞానేశ్వర్ తదితరులు పా ల్గొన్నారు.

# కొండాపూర్ బ్రిడ్జి పనులను త్వ రితగతిన పూర్తి చేయాలి

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ పరిశీలించిన ఎమ్మెల్యే

సిరికొండ, నవంబర్ 21, (ప్రజా జ్యోతి): నియోజకవర్గ పర్యటన లో బా గంగా శు క్రవారం సిరికొండ మం డలం కొండాపూర్ బ్రిడ్జి పనుల ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ కొండాపూర్ సమీ పంలో నిర్మిస్తున్న త్వరితగతిన బ్రిడ్జి పనులు నాణ్యత తో పూ ర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆయన వెంట అ ధికారులు స్థానికులు మరియు సిరికొండ మండల మైనార్టీ చై ర్మన్ ఎండి రంజాన్ పాల్గొన్నా రు.



# ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ పంచముఖి హనుమాన్ ప్రాణ ప్రతిష్ట



భక్తాదులచే ఊరేగింపుగా విగ్రహం

**ఖానాపూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ పట్టణంలో శుక్రవారం ఉదయం పట్టాహాసంగా శ్రీశ్రీశ్రీ పంచముఖ హనుమాన్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభమైంది స్థానిక శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ప్రసన్న ఆంజనేయ ఆలయాలనుండి ప్రాణ ప్రతిష్ట చేయబడే పంచముఖ హనుమాన్ విగ్రహాన్ని భక్తాదులచే మేళతాళాలతో మంగళహారతులతో ఊరేగింపుగా చౌరస్తా లోని ప్రతిష్ట స్థలం దాకా తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో పంచముఖ ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ డాక్టర్ రామ్ నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మాజీ సర్పంచ్ఆకుల శ్రీనివాస్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి శ్రీనివాస్ సింగ్ ప్రవీణ్,జోగురాజెశ్వర్ హనుమాన్ గురుస్వామి పెరుక గంగాధర్ రాజులదేవ్ లక్ష్మీనారాయణ విడిసి అధ్యక్షులు బిసి రాజన్న రాచమల్ల రాజశేఖర్ సింగ్ లక్ష్మీనారాయణ భవాని రాజేశ్వర్ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో సాంప్రదాయ సిద్ధంగా ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిమ్మగడ్డ సందీప్ శర్మ బృందం చే గావించారు అనంతరం జరిగిన హోవన యజ్ఞ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అల్లాడి వెంకటేశ్వర్లు తోట హనుమంతు ఎడ్ల రాజేశ్వర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ దంపతులచే యజ్ఞ కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు శని ఆదివారాలపాటు విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం తో పాటు ఆధ్యాత్మిక చింతనతో చౌరస్తాలోని పంచముఖ హనుమాన్ అటవీ ప్రాంతమంతా హనుమాన్ రామనామ స్మరణతో పాటు ప్రత్యేక పూజస్మరణతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అలరించనున్నాయి ఆలయ విగ్రహ దాత మాజీ మున్సిపల్ చైర్మన్ శైలజ రాజురా సత్యం దంపతులకు సన్మానం ప్రతిష్టించనున్న పంచముఖ హనుమాన్ విగ్రహ దాత తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ శైలజ రాజురా సత్యం దంపతులను పంచముఖ హనుమాన్ ఆలయ ప్రతిష్ట ప్రాంగణంలో పట్టు వస్త్రాలతో ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు



# కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా నీతికా పంత్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా ఆదిలాబాద్ లో ని తెలంగాణ స్పెషల్ పోలీస్ యాపల్ గూడ సెకండ్ బెటా లి యన్ కమాండెంట్ గా పని చే స్తున్న నీతికా పంత్ ను బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వు లు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శుక్రవారం పలువు రు ఐపీఎస్ లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగం గా ఆదిలాబాద్ జిల్లా కేంద్ర స మీపంలో ఉన్న తెలంగాణ స్పె షల్ పోలీస్ యాపల్ గూడ సె కండ్ బెటాలియన్ కమాండెం ట్ గా పనిచేస్తున్న నీతికాపం త్ ను ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా ఎస్పీగా బదిలీ చేస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకాలం అక్కడ ఎస్పీగా ప ని చేసిన పటికంటిలాల్ సుభా ష్ ను అక్కడి నుంచి బదిలీ చేశారు.

### అదిలాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా పి. మౌనిక

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పలు వురు ఐపీఎస్ ల బదిలీల లో భాగంగా ఆదిలాబాద్ కు అద నంగా మరో ఐపిఎస్ అధికారి ని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జా రీ చేశారు. నల్గొండ జిల్లా దేవర కొండ ఏఎస్పీగా పనిచేస్తున్న పి. మౌనిక ను ఆదిలాబాద్ జి ల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) గా బదిలీ చేస్తూ శుక్రవారం రా ష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



# ప్రభుత్వ ఆర్థిక సహాయంను సద్వినియోగం చేసుకోవాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొ జ్జు పటేల్

### కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

**సిరికొండ, నవంబర్ 21, (ప్రజా జ్యోతి):** పేదలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం ను సద్విని యోగం చేసుకోవాలని ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటే ల్ అన్నారు. శుక్రవారం సిరికొం డం మండలం తహిశిల్దార్ కా ర్యాలయంలో 27 మంది పేద లబ్దిదారులకు కల్యాణలక్ష్మి , షాది ముబారక్ ఆర్థిక సహా యం చెక్కులు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ మహిళ లకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని , ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మ హిళా సాధికారత పైన చేస్తున్న కార్యక్రమాలను గుర్తించాలని ఆయన అన్నారు . ఈ కార్యక్ర మంలో అధికారులు , లబ్ధిదా రులు , ఇంద్రవెల్లి మార్కెట్ క మిటీ చైర్మెన్, కాంగ్రెస్ నాయకు లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సమిష్టి కృషికి నిదర్శనమే ఈ అవార్డు

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 21 ,( ప్రజాజ్యోతి ):** అధికారుల సమిష్టి కృషికి నిదర్శనంగానే అవార్డులు, రివార్డులు లభిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇటీవల జిల్లాకు లభించిన 'జల సంచాయ్ %-% జనభాగిదారి' అవార్డు సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జల సంరక్షణలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రజల భాగస్వామ్యమే ఈ అవార్డుకు కారణం అన్నారు. లక్ష్యాలను సమయానికి చేరుకోవడమే కాకుండా, అమలు విధానంలో పారదర్శకత చూపడంతోనే రాష్ట్ర స్థాయిలో జిల్లా ముందంజలో నిలిచింది అని పేర్కొన్నారు. జిల్లాలో భూగర్భ జలాల సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి నిల్వ ప్రాజెక్టులు, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలలో అధికారులు అద్భుతంగా పని చేశారని కొనియాడారు. ముందుముందు ఇదే ఉత్సాహం కొనసాగించాలని సూచించారు. పలువురు క్షేత్రస్థాయి ఉద్యోగులు మాట్లాడుతూ, అత్యల్ప సమయంలో సమర్థవంతంగా కార్యక్రమాలు పూర్తి చేయడానికి కలెక్టర్ మార్గనిర్దేశం ముఖ్య కారణమని తెలిపారు. అనంతరం కలెక్టర్ కేక్ కట్ చేసి, అవార్డు సాధనలో సేవలందించిన అధికారులకు శాలువాలు చుట్టి సన్మానం చేసి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం 18 ఫాగింగ్ యంత్రాలను మండల స్థాయిలో ఎంపీఓలకు కలెక్టర్ పంపిణీ చేశారు. వర్షాకాలంలో దోమల నిర్మూలనకు వీటిని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్‌డీవో విజయలక్ష్మి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవోలు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లింగాపూర్ గ్రామ పంచాయతీ కి డెడ్ బాడీ ఫ్రీజర్ విరాళం



**కడెం, నవంబర్ 21(ప్రజా జ్యోతి):** మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి రంజిత్, సుదర్శన్ రాజ్, పదాల రాజేష్ హారిక, దేశెట్టి లావణ్య భూమేష్, దానవేణి భూమవ్వ భూచన్న, కట్ట సరిత రాజేంద్ర ప్రసాదులు కలిసి లింగాపూర్ గ్రామ పంచాయతీకి డెడ్ బాడీ పెట్టే ఫ్రీజర్ ను విరాళంగా అందించారు. ఈ డెడ్ బాడీ ఫ్రీజర్ నిర్వహణ బాధ్య తను గ్రామపంచాయతీ అధి కారులు చేపడతారని తెలిపా రు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ లింగాపూర్ గ్రామంలో ఎవరికైనా ఈ ఫ్రీజర్ పెట్టే అవసరం అయి తే వారు 500 రూపాయలు అ దేవిధంగా ఇతర గ్రామాల వారు దీనిని అవసరంగా వినియో గించుకుంటే వారికి 1000 రూ పాయల వరకు ఖర్చు నిర్ణయించినట్లు పంచాయతీ కార్యద ర్శి తెలిపారు. ఈ సందర్భంగా డెడ్ బాడీ ఫ్రీజర్ పెట్టెను పంచాయతీకి అందించిన వీరిని గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపు తూ అభి నందించారు.

# పిల్లల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**రాష్ట్ర చైల్డ్ కమిషన్ చైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి**




**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21, (ప్రజా జ్యోతి):** పిల్లల రక్షణ, భద్రత, విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమా ల అమలులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బాల ల హక్కుల కమిషన్ చైర్ పర్స న్ సీత దయాకర్ రెడ్డి తెలిపా రు. శుక్రవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల బాలల భద్రత, బాల్య వివాహాల నియంత్రణ, పాక్సో చట్టం అమలు, చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థపై అధికారు లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్‌పర్సన్ మాట్లాడు తూ పిల్లలకు రక్షణ, విద్య, ఆ రోగ్యం, గౌరవంతో జీవించే హ క్కులు ఉన్నాయని, ఈ హక్కు లను కాపాడటం ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం మొత్తం పాలుపంచుకోవాల్సిన బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంకా బాల్య వివాహా లు నమోదవడం ఆందోళన కరమని పేర్కొన్న ఆమె, సమా చారం వచ్చిన వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. గ్రామస్థాయిలో ప ర్యవేక్షణ బలోపేతం చేయా లని, బాల్య వివాహ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చే యాలని సూచించారు. అలాగే హాస్టళ్లు, ఆశ్రమాలు, పాఠశాల ల్లో పిల్లలపై వేధింపులు, దుర్వి నియోగం, నిర్లక్ష్యం పై జీరో టా లరెన్స్ విధానంతో వ్యవహరిం చాలని సూచించారు. స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా విని యోగం పెరిగిన నేపథ్యంలో పి ల్లలు సైబర్ మోసాలు, అనారో గ్యకర ఆన్‌లైన్ గేమ్స్ ప్రభావా నికి గురవుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ఆన్‌లైన్ ప్రవర్తనను గ మనించాలని, వారు ఏ యా ప్స్ వాడుతున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే అం శాలపై అవగాహన తప్పనిసరి అని సూచించారు. బాలల అ త్యవసర సమస్యల పరిష్కారా నికి చైల్డ్‌లైన్ 1098 సేవలను ప్రజలు విస్తృతంగా వినియో గించుకోవాలని కోరారు. పాక్సో చట్టం అమలు, బాల కార్మిక నిర్మూలన, సిపిఎస్ బలోపే తం పై అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సూ చించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో చి న్నారుల రక్షణకు సమగ్ర చర్య లు చేపడు తున్నట్టుగా తెలిపా రు.ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా ఇప్పటి వర కు మొత్తం 354 మంది చిన్నా రులను గుర్తించి, డ్రాప్‌అవుట్ పిల్లలను బడిలో చేర్పిచే చర్య లు చేపట్టినట్లు తెలిపారు. షీ టీమ్, భరోసా సెంటర్, ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా కళాజాత బృందాల సహాయం తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల ని యంత్రణ కోసం పటిష్ట చర్య లు కొనసాగుతున్నాయని చె ప్పారు. ఇప్పటి వరకు 83 పా క్సో కేసులు నమోదు చేసి వి చారణ జరుపుతున్నట్లు తెలి పారు. బడిబాట ప్రోగ్రాం కింద కెజిబీవీలు, పాఠశాలలు, భవి త కేంద్రాల్లో మరుగుదొడ్లు, భ వనాలు, పెయింటింగ్ వంటి అభివృద్ధి పనులు చేపట్టామ న్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందే లా ప్రత్యేక చర్యలు తీసుకు న్నామన్నారు. 70 శాతం ప్రస వాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని, వైద్య సేవ ల నాణ్యతను మరింత పెంచే దిశగా చర్యలు కొన సాగుతు న్నాయని కలెక్టర్ వివరించారు. విద్య, ఆరోగ్య విభాగాల పురో గతిని ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నిర్మల్ జి ల్లా స్థానిక సంస్థల అదనపు క లెక్టర్, ఇంఛార్జి జిల్లా సంక్షేమ అధికారి ఫైజాన్ అహ్మద్ మా ట్లాడుతూ జిల్లాలో 31 సెక్టర్లలో 931 అంగన్వాడీలు, 0%–%6 ఏళ్ల పిల్లలకు సేవలు అంది స్తున్నా యని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 57 కేసులు నమోదు చేసి విచారణ జరిపా మని తెలిపారు. డ్రాప్‌అవుట్ పిల్లలను తిరిగి పాఠశాలల్లో చే ర్పించడం జరిగిందని అన్నా రు. 2023 నుంచి ఇప్పటి వర కు 44 బాల్య వివాహ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.120 పాక్సో కేసుల్లో పరిహారం అందించడం జరిగిం దని అన్నారు. పాఠశాలల్లో గు డ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహ న కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని, కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తు న్నామని తెలిపారు. బాల కార్మి కులను పనిలో పెట్టుకున్న వారి పై కేసులు నమోదు చేశామని, రక్షిత వాతావరణం కల్పించి బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించామన్నారు. గ్రామాల్లో బాల్య వివాహ నిరోధక కమి టీలు ఏర్పాటు చేసి, బాల్య వి వాహాల పరిణామాలపై వాల్ పెయింటింగ్స్ ఏర్పాటు చేయ డం జరిగిందని అన్నారు. జిల్లా లో బలశక్తి, అమ్మ రక్షిత కార్య క్రమాల పురోగతిని వివరించా రు. అనంతరం కమిషన్ చైర్ పర్సన్, సభ్యులను శాలువా, జ్ఞాపికలతో కలెక్టర్ సత్కరించా రు. అంతకుముందు పట్టణ కే జీబీవీ, రిక్షా కాలనీ లోని అంగ న్వాడీ కేంద్రాన్ని బాలల కమిష న్ బృందం పరిశీలించి అధికా రులకు పలు సూచనలు చేశా రు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు వందన గౌడ్, అపర్ణ, సరిత, ప్రేమలత, వచన్ కుమా ర్, ఆదిలాబాద్, నిర్మల్ ఏఎస్పీ లు సురేందర్ రావు, అవినాష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికా రి మిల్కా, డిఎమ్ అండ్ ఎచ్, ఓ రాథోడ్ నరేందర్, నిర్మల్ డి ఈ ఓ బోజన్న, ప్రోగ్రాం కోర్డినేట ర్ డా.సౌమ్య, విద్యా, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీస్, శాఖల అ ధికారులు, సిడబ్ల్యూసి సభ్య లు, తదితరులు పాల్గొన్నారు.



# మండల పరిషత్ పాఠశాల లో ఫుడ్ ఫెస్టివల్

**ఆదిలాబాద్ టౌన్ నవంబర్ 21 ( ప్రజాజ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా బేల మండలం పాత సాంగిడి మండల పరిషత్ పాఠశాల లో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రబియాబి , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జాడే సుదర్శన్ ,రాజేశ్వర్ ,రఘునాథ్ గార్లు హాజరైనారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సుదర్శన్ మాట్లాడుతూ పౌష్టిక ఆహారం తినడం వల్ల కలిగే లాభాలను సవివరంగా వివరించారు .ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆరోగ్యంపై అనుకూలమైన ప్రభావాన్ని చూపిస్తాయని పేర్కొన్నారు .ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. అశోక్ , ఉపాధ్యాయులు ,ఎన్.సంతోష్ , పి.నారాయణ గార్లను మనస్పూర్తిగా అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు మునుముందు ఎంతో ఉత్సాహంగా జరపాలని అన్నారు.

# జె వి వి ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



**బోథ్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ 2025 ను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోథ్ లో శుక్రవారం నిర్వహించారు. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గజపల్లి నర్సయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ యొక్క ప్రాముఖ్యత, శాస్త్రీయ వైజ్ఞానిక అంశాలకు సంబంధించి పోటీ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలనే విషయాలపై విద్యార్థులకు తెలియజేశారు. అలాగే జన విజ్ఞాన వేదిక పరీక్ష నిర్వాహకులు బైరి సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నతనం నుంచే శాస్త్రీయ,వైజ్ఞానిక దృక్పథాన్ని అలవరచాలన్న ఉద్దేశంతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ఈ పరీక్షను పాఠశాల, మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 8,9,10 వ తరగతి విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ పట్టణంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**ఖానాపూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం శుక్రవారం జరిగింది ఈ సందర్భంగా భీష్ముని చిత్రపటానికి పూలమాలవేసి పూజించారు గంగపుత్రులు నీలిరంగు జెండాను ఎగరవేసారు ఇందులోసంఘం అధ్యక్షులు పరిమి సురేష్ మాట్లాడుతూ ప్రమాదకరమైన వృత్తి అయినటువంటి చేపల వేట చేసే గంగపుత్రులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని అన్నారు ఉపాధ్యక్షులు పరిమి రమేష్ డైరెక్టర్లు మైలారపు గంగాధర్ మింగు భీమన్న గద్దమీది రవి పెద్దబోయిలు పరిమి చంద్ర విలాస్ ఉప్పల్వార్ లాలు పెద్దమనుషులు కాశ వేణి లక్ష్మణ్ గద్దమీది నరసయ్య మైలారపు బీమ్ రావు కాశ వేణి గణేష్ గడప నరేష్ పరిమి నరసయ్య రమేష్ నరేష్ ప్రశాంత్ నవీన్ సాయన్న భీమరాజాం సురేష్ రమేష్ నరేష్ సంతోష్ శ్యామ్ నరేష్ రాజు రవి చంటి సాయి ప్రవీణ్ అరుణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు అండగా జిల్లా పోలీసులు ఉండేలా కర్తవ్య బోధన



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21, (ప్రజా జ్యోతి):** ప్రజా రక్షణలో 24 గంటలు కృ షి చేస్తున్న బలమైన శక్తిగా ఉం డే పోలీసు వ్యవస్థ సిబ్బందికి క్రమశిక్షణ సమయపాలనతో పాటుగా, నీతి నిజాయితీలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ తెలిపారు. పోలీసు సిబ్బం ది వ్యవస్థ కీర్తి ప్రతిష్టలను పెం చే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. వార్షి క తనిఖీలలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. మొ దటగా సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరిం చి, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్ ఐ వి విష్ణువర్ధన్ పూల మొ క్క అందజేసి ఆహ్వానించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ ను పరి శీలించి పరిశుభ్రతపై దృష్టి సా రించాలని, పోలీస్ స్టేషన్ ప్రాం గణంలో చెట్లను నాటుతూ ప చ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవ రణలో ఉన్న వాహనాలను పరి శీలించి వాటి స్థితిగతులను కే సు పరిస్థితిలను తెలుసుకు న్నారు. పోలీసు సిబ్బంది కి కే టాయించిన వస్తువులను వారి సర్వీస్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ 24 గంటలు ప నిచేసే వ్యవస్థలలో పోలీసు వ్యవస్థ కీలకమైనదని, ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణ బాధ్యతలను పోలీసు వ్యవస్థ చే పడుతుందని, దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడు పోలీసు కీర్తి ప్రతిష్టలు సమాజంలో ఉన్నత స్థాయికి చేరుతాయని తె లిపారు. మండల పరిధిలో ఎ లాంటి ఆసాంఘిక కార్యకలా పాలు జరగకుండా పర్యవేక్షిం చాలని, గ్రామాలను సందర్శి స్తూ వారికి సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ క్లబ్, పోలీసు అక్క, మహిళల భద్రత, షీ టీం, ముఖ్యంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించాలని తెలిపారు. విలేజ్ పోలీ స్ ఆఫీసర్ వ్యవస్థ పూర్తి సమాచార సేకరణ చేపట్టి ప్రజలలో మమేకం కావాలని తెలిపారు. నూతన ఆవిష్కరణలను తెలు సుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసుల దర్యాప్తు పరిశోధనలు నిర్వహించాలని బాధితులకు సరైన సమయం లో న్యాయం జరిగే విధంగా కృ షి చేయాలని తెలిపారు. పోలీ స్ స్టేషన్ కు వచ్చే బాధితుల ప ట్ల బాధ్యతగా వ్యవహరించి సి బ్బందిని కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల న్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్వహించే వారిపట్ల, రౌడీయిజం, గుండాయిజం చేసేవారిపట్ల కఠినంగా వ్యవహరి స్తూ ఉండాలని తెలిపారు. ప్ర జల కు ఇబ్బందులు కలిగించే వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎంతటి వారినై నా ఉపేక్షించకూడదని తెలిపా రు. బాధితులకు అండగా పోలీసు వ్యవస్థ ఉండాలని సూచిం చారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా తనిఖీలు నిర్వహించాలన్నా రు. పోలీసులకు యూనిఫామ్ అనేది అందాన్నిస్తుందని, విధు ల నిర్వహణలో చక్కటి యూనిఫామ్ ధరించాలని సూచిం చారు. అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డు కట్టవేసే లా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. విధుల నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులను ప్రశంస పత్రాలను అందజేయ డం జరుగుతుందన్నారు. స్టేష న్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీ లించి రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాల ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణి దర్, ఎస్ఐ వి విష్ణువర్ధన్, సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.












## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథా న్ని పెంపొందించుకోవాలి

**మండల విద్యాధికారి సోమయ్య**

**ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 21, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథా న్ని పెంపొందించు కోవాలని అదిలాబాద్ మండల విద్యాధి కారి సోమయ్య సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్ట ణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ సోమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్సు పట్ల ఆసక్తిని పెంపొందించు కుంటూ శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు ఎదిగినట్లయితే ఉన్నత స్థానాలకు చేరుకుంటా రని అన్నారు. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షు లు లచ్చిరాం, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల ర వీందర్, జిల్లా అధ్యక్షులు దండ నాయక ఉమాకాంత్, జిల్లా నా యకులు ఎస్ గంగయ, ఆత్రం సంతోష్ కుమార్, నాగరాజు, నారాయణ ,లింగారెడ్డి, లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ దేవేందర్ పటాస్కర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అభిలాష అభినవ్ ను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

**లక్ష్మణ చాంద, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ తరఫున నిర్మల్ లో జల సంరక్షణ జాతీయ స్థాయిలో అత్యుత్తమ దక్షిణాది రాష్ట్రాలలో ఉత్తమ"జన్ సంచాయ్ జన్ భాగీ దారి"పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ అశోక్, శేఖర్ రెడ్డి, బొంగురాల మల్లేష్, ఏరకారి నరేష్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

